


# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

ఆదివారం 5-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 08 రూ॥ 6.00







# చర్చకు చోటు లేకుండా చేసుకున్న చద్దా!

## నాయకుడి అత్యాశ పార్టీకి చేటు!

## ఆప్ నాయకుడు రాఘవ్ చద్దాపై వేటు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## చరిత్ర కావాలనుకున్నాడు.. చర్చకు అవకాశం కోల్పోయాడు!

- పార్టీ ప్రస్తావన లేకుండా తన సొంత అభిప్రాయాలతో మాట్లాడం మొదలు పెట్టాడు.
- పార్టీ నాయకుల మీద కేసుల సందర్బంలో నోరు మెదపలేదు.
- కేజ్రీవాల్ అరెస్ట్ పై పెద్దగా స్పందించలేదు.
- మనీష్ సిసోడియా ఏడాదిన్నర జైలు జీవితంపై మాట్లాడలేదు.
- సొంత పార్టీ మీద కేసులు నమోదుపై గళమెత్తలేదు.
- చర్చల్లో తన పార్టీ ప్రస్తావన లేకుండా మాట్లాడుతూ వచ్చాడు.
- వ్యక్తి గత ఇమేజ్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు.
- ప్రజా సమస్యల ముసుగులో బలపడాలని చూసాడు.
- జంజీ నాయకుడిగా గుర్తింపు రావాలని కోరుకున్నట్లున్నారు.
- పార్టీ ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేశాడు.
- తన చర్చల ద్వారా పెరగాలని చూసాడు.
- పార్టీ కోసం కాకుండా వ్యక్తి గత ప్రతిష్ట కోసం పాకులాడాడు.
- పదవిని అడ్డం పెట్టుకొని సొంత ఇమేజ్ బిల్డప్ చూసుకునే ప్రయత్నం చేశాడు.
- యువత లో మంచి క్రెజ్ సంపాదించుకున్నాడు.
- తన పార్టీ ప్రస్తావన పూర్తిగా మర్చిపోయాడు. -అందుకే పార్టీ పక్కన పెట్టింది.
- కేంద్రం మీద యుద్ధం ముసుగులో తన పేరు కోసం కృషి చేసాడు.
- ఎప్పుడైనా పార్టీ లేకుండా నాయకులు పుట్టలేరు.
- పార్టీ పెట్టినా అందరూ నాయకులు కాలేరు.
- ఇంకా బలమైన నాయకుడుగా పేరు పూర్తిగా రాకుండానే తొందర పడ్డారు.
- మీడియా వెంట పడుతుంటే తన వల్లే అని భ్రమ పడ్డాడు.
- పార్టీ అండ లేకుంటే ఎవ్వరూ దరి చేరరనే విషయం మర్చిపోయాడు.
- ఇతర పార్టీల నుంచి వస్తున్న సానుభూతి నిజమనుకుంటున్నాడు.
- నాలుగు రోజులు గడిస్తే అసలు వాస్తవం తెలుసుకుంటాడు.
- తనది కాని మీడియను నమ్మి బాగుపడిన వారు ఎవరు లేరు.
- ఈ నిజం తెలుసుకుంటేనే నాయకుడు గా రాణించ గలడు.

హైదరాబాద్, నేటిధాత్రి:

రాఘవ్ చద్దా.. ఈ మధ్య కాలంలో ఇతని పేరు వినవి వారుండదు. ఆయన రాజ్యసభలో వేసిన ప్రశ్నలు తెలియకుండా వుండరు. కొద్ది రోజుల్లోనే అత్యంత పాపులర్ అయిన రాజ్యసభ సభ్యుడు, ఆప్ పార్టీ డిల్లీ నాయకుడు రాఘవ్ చద్దా. అనుకోకుండా మొన్న రాఘవ్ చద్దా రాజ్యసభలో డిప్యూటీ లీడర్ పదవి పోయింది. పైగా ఆయనకు తమ పార్టీ తరుపున రాజ్యసభలో మాట్లాడేందుకు కూడా సమయం కేటాయించకండి అంటూ ఆప్ పార్టీ నుంచి రాజ్యసభ చైర్మన్‌కు ఉత్తరం చేరింది. ఈ విషయం ఆప్ పార్టీయే ప్రకటించింది. దేశమంతా ఒక్కసారిగా అవాక్కయింది. మీడియా దానిని హైలెట్ చేసింది. మాట్లాడే గొంతు నొక్కేశారని సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు కనిపించాయి. కాని ఆప్ పార్టీ ప్రకారం ఆయన పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేయకపోయినా, వ్యక్తిగత ఇమేజ్‌కోసం పాకులాడుతున్నాడన్నది స్పష్టం. సహజంగా రాజీకయాల్లో వున్న వాళ్లు తమ సొంత ఇమేజ్‌ను బిల్డప్ చేసుకోవాలని చూడడంతో తప్పులేదు. పెద్ద నాయకుడు కావాలన్న ఆశలోనూ ఇబ్బంది లేదు. కాని పార్టీ తరుపున కాకుండా తన వ్యక్తిగత ప్రతిష్ట కోసం మాత్రమే పదవులు వినియోగించుకుంటామంటే ఏ పార్టీ ఊరుకోదు. రాజకీయ పార్టీ ఏదైనా సరే సహించదు. ఇక్కడా సరిగ్గా అదే జరిగింది. ఆప్ పార్టీ రాఘవ్ చద్దాకు అడుగడుగునా కీలక పాత్రనిస్తూనే వస్తోంది. ఆపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎప్పటికప్పుడు కీలకమైనబాధ్యతలు అప్పగిస్తూ వచ్చారు. ఉన్నత విద్యావంతుడు, ఆర్థిక శాస్త్రంపై మంచి పట్టున్న నాయకుడుగా రాఘవ చద్దాను పార్టీ గుర్తించింది. గతంలో అవినీతి వ్యతిరేక ఉద్యమం సమయంలో అరవింద్ కేజ్రీవాల్ ఆయనను ఆదరిస్తూ వచ్చారు. పార్టీలో మంచి ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చారు. డిల్లీలో ఎమ్మెల్యేగా కూడా పార్టీ అవకాశమిచ్చింది. కాని ఆయన పార్టీ ఇచ్చిన గుర్తింపును నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆప్ పార్టీపై కత్తికట్టినప్పటి నుంచి రాఘవ్ చద్దా తన సొంత రాజకీయ పరపతి పెంచుకునే ప్రయత్నం మొదలు పెట్టారు. బిజేపి ఆ పార్టీపై రాజకీయంగా అణచివేసే వ్యూహాలను అనుసరిస్తున్నప్పుడు కూడా రాఘవ చద్దా సైలెంట్‌గానే వున్నారు. ఆ ప్ పార్టీకి చెందిన నేతలను వరసుగా అరెస్టులు చేస్తున్నప్పుడు కూడా రాఘవ చద్దా మౌనంగానే వున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయినా పార్టీ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆయనకు ప్రాదాన్యత తగ్గించలేదు. రాజ్యసభకు ఎంపిక చేసిన మరీ మరింత ప్రాదాన్యతనిస్తూ వచ్చింది. ఆప్ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఏడాదిన్న కాలం పాటు జైలు పాలు చేసినప్పుడు కూడ ఆయన ఎలాంటి స్పందన చూపించలేదు. పార్టీకి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించలేదు. బిజేపి మీద పోరాటం చేయలేదు. పార్టీ పరంగా ఉద్యమాలలో పాలు పంచుకోలేదు. రెండున్న సంవత్సరాలుగా ఆయన పార్టీ కార్యాలయం వైపు కూడా చూడడం లేదన్న వార్తలున్నాయి. ఆఖరుకు ఆప్ పార్టీ అదినేత అరవింద్ కేజ్రీవాల్ ను సిబిఐ అరెస్టు చేసి ఐదు నెలలు జైలులో పెట్టింది. అయినా ఆయన ఎక్కడా పార్టీ కోసం పని చేసిన దాఖలాలు లేవు. మద్యం పాలసీ విషయంలో కోర్టు తీర్పు, నిందితులందరూ విడుదలయ్యారు. ఆ సమయంలో కూడా రాఘవ్ చద్దా పార్టీతో లేరు. ఇలా కీలకమైన ఘట్టాలప్పుడు ఆయన కేజ్రీవాల్ పక్కన లేరు. ఆయనకు అండడం లేదు. పార్టీ పరమైన కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం లేదు. కాని పార్లమెంటు సమావేశాలప్పుడు మాత్రం ప్రజా సమస్యలపై చర్చ పేరుతో ఆయన ప్రస్తావించే అంశాలు కూడా ఆప్ పార్టీ పరంగా ప్రశ్నించే అర్ధం వచ్చేలా ఆయన మాట్లాడడం లేదు. కేవలం ఆయనకు మాత్రమే పేరు వచ్చేలా చూసుకుంటున్నారు. ఇలా గత ఏడాది కాలంగా పార్టీ రాఘవ్ చద్దా వ్యవహారాన్ని నిశితంగా పరిశీలిస్తూ వస్తోంది. ఆయనను ఏనాడు పార్టీ కూడ ప్రశ్నించలేదు. అయినా ఆయన లో మార్పు రాలేదు. ఇటీవల కాలంలో ఇక రాఘవ చద్దా తన సొంత ఇమేజ్‌ను పెంచుకునేందుక అటు పార్లమెంటు వేదికగా, ఇటు సోషల్ మీడియా ద్వారా తన రాజకీయం మొదలు పెట్టారు. రకరకాల సమస్యలపై ఆయన గళమెత్తుతూ వస్తున్నారు. ఆఖరుకు గిగ్ కార్మికుల సమస్యలపై కూడా పోరాటం చేస్తూ వస్తున్నారు. వారి సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు ఒక రోజు గిగ్ వర్కర్ అవతారమెత్తారు. డోర్ డెలివరీ ఎంత కష్టమో చూపించారు. గిగ్ కార్మికులు పడుతున్న కష్టాలను ప్రపంచానికి చూపించారు. ఇంత వరకు బాగానే వుంది. ప్రజా సమస్యలు లేవనెత్తడం కోసమే ప్రజా ప్రతినిధులు వుండాలి. అయితే అదే సమయంలో పార్టీ పరమైన కార్యక్రమాలలో కూడా పాలు పంచుకోవాలి. పార్టీ తరుపున పోరాటాలు చేయాలి. అంతే కాని పూర్తిగా ఇండిపెండెంటుగా గెలిచిన ఎమ్మెల్యేలాగా, ఎంపిలాగా వ్యవహరిస్తామంటే ఏ పార్టీ ఊరుకోదు. నిజం చెప్పాలంటే రాఘవ్ చద్దా లేకుపోయినా, ఆప్ పార్టీ వుంటుంది. ఆప్ లేకుండా రాఘవ్ చద్దా నాయకుడు అయ్యేవారు కాదు. పార్టీ ఆయనకు ఎంతో ప్రాదాన్యతనిస్తూ ఇంత ఎత్తు ఎదిగేందుకు అవకాశం కల్పించింది. ఆ అవకాశాలను అందిపుచ్చుకొని ఆయన నాయకుడిగా ఎదగడానికి పార్టీకూడా సహకరిస్తుంది. భవిష్యత్తులో కూడా మరింత గుర్తింపు నిస్తుంది. కాని ఆ అవకాశాలను తన రాఘవ్ చద్దా పోగొట్టుకున్నట్లే లెక్క. పార్టీ అదినేతలైనా సరే పార్టీకి కట్టుబడి మాత్రమే పనిచేయాలి. ఏ నాయకుడు పార్టీకి సంబంధం లేకుండా పనిచేస్తామంటే ఏ పార్టీ ఉపేక్షించదు. ఇక్కడ కూడా సరిగ్గా అదే జరిగింది. ఎందుకంటే తెలంగాణ రాజకీయాలనే చూసుకున్నా, జాతీయ రాజకీయాల గురించి చెప్పుకున్నా, పార్టీ అధినేతలను గురించి ప్రస్తావించకుండా రాజకీయాలు చేయడం ఏ నాయకుడికైనా అసాద్యం. బిజేపి నాయకులెవర్వరైనా సరే ప్రధాని మోడీ గురించి ప్రస్తావించకుండా ఏ ప్రసంగం చేయరు. అటు పార్లమెంటులోనైనా, రాష్ట్రాలలో వున్న ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆఖరుకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులైనా సరే బిజేపి పెద్దలను ఉటంకిస్తూనే రాజకీయాలు చేస్తారు. రాజకీయ సభలైనా, ప్రభుత్వ కార్యకాలాపాలలోనైనా సరే ఆ పార్టీ పెద్దలను గుర్తు చేసుకుంటు వుండాలి. అవి పార్టీ పరమైన సిద్దాంతాలుగానే చూడాల్సి వుంటంది. కాంగ్రెస్ విషయానికి వస్తే ఏ నాయకుడైనా సరే ప్రతిసారి ఆ పార్టీకి చెందిన నేతలు ఇందిరాగాందీ నుంచి మొదలు రాహుల్ గాందీ, ప్రియాంకా గాందీ, ఆఖరుకు ఇప్పుడు ఏఐసిసి. అద్యక్షుడుగా వున్న మల్లికార్జున ఖర్గే లను గుర్తు చేసుకోకుండా వుంటే పార్టీ క్షమించదు. ప్రాంతీయ పార్టీలలో ఈ పట్టింపులు మరింత ఎక్కువగా వుంటాయి. కేసిఆర్ పేరును పదేపదే గుర్తుచేసుకోకుండా ఏ పార్టీ నాయకుడు మాట్లాడరు. వీలు దొరికన ప్రతిసారి కేసిఆర్‌ను గుర్తు చేసుకుంటూ మాట్లాడాల్సిందే. ఆ నాయకుడికి ఆకాశానికెత్తాల్సిందే. తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే ఎన్టీఆర్, చంద్రబాబుల పేర్లు వాడకుండా ఏ నాయకుడు ఎక్కడ మాట్లాడినా పార్టీ ఆ క్షణమే పక్కన పెట్టే పరిస్దితులు ఎదురౌతాయి. అలాంటిది రాఘవ్ చద్దా పార్టీ ప్రస్తావన గాని, ఆప్ పార్టీ అదినేత అరవింద్ కేజ్రీవాల్‌ను గుర్తు చేసుకోకుండా ఆ పార్టీ అవకాశాన్ని , సమయాన్ని వినియోగించుకుంటుంటే ఊరుకుంటారా? ఏ పార్టీ ఊరుకోదు. ఆప్ కూడా వదిలిపెట్టలేదు. రాజకీయ పార్టీల నాయకులెంత వారైనా సరే ఒక లిమిట్ వుంటుంది. ఆ లిమిట్ దాటితే ఎ వరికైనా సరే వేటు పడుతుంది. ఇక్కడ కూడా అదే జరిగింది. రాఘవ చద్దాకు అన్యాయం జరగలేదు. అలా మరే ఏ నాయకుడు కట్టుదాటకుండా వుండాలంటే ఇలా వేటు వేస్తేనే అందరూ జాగ్రత్తగా వుంటారు. పార్టీని రక్షించుకుంటారు.

# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY

ఆదివారం 5-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 08 రూ॥ 6.00






# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

- ఈ నెల 6న సీఎం శంకుస్థాపన
- భక్తుల రద్దీకి తగ్గట్టుగా విశాల రోడ్లు
- ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలకే అనుమతి
- పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు
- రాజకీయ కార్యకలాపాలకు నో
- శాస్త్రోక్తంగా, ఆధ్యాత్మిక వాతావరణంతో అభివృద్ధి

## రూ. 225 కోట్లతో సరస్వతి ఆలయ అభివృద్ధి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రభుత్వం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌కు సీఎం ఆమోదం తెలిపారు.

శనివారం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో బాసర ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

### భక్తుల రద్దీకి తగ్గట్టుగా విశాల రహదారులు

బాసరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే నేపథ్యంలో విశాలమైన రహదారులు, మెరుగైన రాకపోకలు, సౌకర్యవంతమైన మౌలిక వసతులు కల్పించాలని సీఎం సూచించారు. భవిష్యత్‌లో మరింత భక్తుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాల ప్రణాళికతో పనులు చేపట్టాలని ఆదేశించారు.

### ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలకే అనుమతి

పర్యావరణ పరిరక్షణ, ప్రశాంతత, పవిత్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

### తిరుమల తరహాలో రాజకీయాలకు నో

బాసర ఆలయ పరిసరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

### "అభివృద్ధి అద్భుతంగా ఉండాలి"

మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించిన సీఎం, బాసర అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, ఆలయ మహిమాన్వితత, పవిత్రత, ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు తదితరులు హాజరయ్యారు.

# అమరావతి పనుల్లో జాప్యం అస్సలు సహించను





- చకచకా పనులు సాగి తీరాల్సిందే
- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
- నిర్మాణ పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:
రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యాన్నీ సహించబోనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు అన్ని నిర్మాణాలు పూర్తి కావాల్సిందేనని కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులను ఆయన కఠినంగా ఆదేశించారు. అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పనుల పురోగతి, లక్ష్యాల సాధన, కార్మికుల వినియోగం, యంత్రాల వినియోగం, వారం–నెలవారీ టార్గెట్లపై ముఖ్యమంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు.

### అగ్ని ప్రమాదాలపై సీరియస్

రాజధాని నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాలపై సీఎం తీవ్రంగా స్పందించారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలదే కాదా? అంటూ ప్రశ్నించారు. నిర్లక్ష్యంతో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని, ఘటనల తర్వాత కూడా అధికారులు, సంస్థలు సమయానికి స్పందించకపోవడం సరికాదని మండిపడ్డారు. "ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. అలాంటి పరిస్థితుల్లో నిర్మాణ సంస్థలు, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి" అని సీఎం హెచ్చరించారు.

### ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఆటంకాలు వద్దు

రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా ఎలాంటి ఆటంకం లేకుండా సాగాలని సీఎం ఆదేశించారు. ఈ సరఫరాలో కృష్ణా జిల్లా అటవీ శాఖ అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు, రాజధానికి అవసరమైన నిర్మాణ సామగ్రి గ్రీన్ ఛానెల్ ద్వారా తరలేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

"ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దు. సరఫరాకు అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు.

### 20 వేల మంది కార్మికులతో పనులు వేగంగా

ప్రస్తుతం అమరావతి నిర్మాణ ప్రాంతంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు వివిధ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అధికారులు సీఎంకు వివరించారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసిందో, ఎక్కడ ఆలస్యం జరుగుతోందో సీఎం పనుల వారీగా సమీక్షించారు. వర్షాకాలం రాకముందే పూర్తి చేయాల్సిన పనులపై స్పష్టమైన లక్ష్యాలు నిర్ణయించుకోవాలని, అవసరమైతే మ్యాన్‌పవర్‌ను పెంచాలని నిర్మాణ సంస్థలకు సూచించారు.

### "రాజధాని నిర్మాణం కాంట్రాక్ట్ పని కాదు… చరిత్ర"

అమరావతి నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని, ప్రస్తుతం ఈ పనుల్లో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరూ చరిత్రలో నిలిచిపోతారని సీఎం చంద్రబాబు అన్నారు. "మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు. కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. అమరావతిని అద్భుతంగా, వినూత్నంగా, భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉంది" అని పేర్కొన్నారు. అలాగే నిర్మాణాలు నాణ్యతతో, ఖర్చు తగ్గించే విధానాలతో సాగాలని, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా వినూత్న ఆలోచనలు ఉంటే ప్రభుత్వంతో పంచుకోవచ్చన్నారు.

### రూ.57,821 కోట్ల పనులు వివిధ దశల్లో

ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో రూ.57,821 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. వీటిలో:

**హౌసింగ్ ప్రాజెక్టులు**
**రోడ్లు**
**ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్**
**ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్**
**అసెంబ్లీ భవనం**
**హైకోర్టు**
**సచివాలయం**
**ఇతర ఐకానిక్ నిర్మాణాలు**

వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. గత ప్రభుత్వ కాలంలో నిలిచిపోయిన, రద్దయిన పనులకు సంబంధించిన వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ నిర్మాణాలను ప్రారంభించిందని సమీక్షలో వెల్లడైంది. నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్ల మధ్య టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించినట్లు అధికారులు తెలిపారు.



## కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

- రేవంత్ ఆదేశాలతోనే దాడి జరిగిందని బీఆరెస్ ఆరోపణ
- తీవ్రంగా ఖండించిన హరీష్ రావు, నిరంజన్ రెడ్డి
- దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు

04 లో

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్



- కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు
- బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు

వరంగల్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రజల సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర

04 లో

## 28 జిల్లాలతో కొత్త ఏపీ మ్యాప్ విడుదల



- రాజధాని అమరావతికి ప్రత్యేక గుర్తింపు
- మార్కాపురం, పోలవరం కొత్త జిల్లాలు – రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ అధికారిక ప్రచురణ

అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం దృష్ట్యా 28 జిల్లాలతో కూడిన రాష్ట్ర నూతన అధికారిక మ్యాప్‌ను విడుదల చేసింది. ఈ మ్యాప్‌ను రాష్ట్ర విపత్తు నిర్వహణ

04 లో



చెన్నారావుపేట మండలంలో షాపు నంబర్ 18 నుండి బెల్టు షాపులకు విక్రయాలు
షాపు నంబర్ 19 నుండి ప్రజలకు అమ్మకాల నిర్వహణ




నల్లబెల్లి మండల కేంద్రంలో షాపు నెంబర్ 10 నుండి ప్రజలకు మద్యం అమ్మకాలు,షాపు నంబర్ 11 నుండి బెల్టు షాపులకు విక్రయాలు దృశ్యం




దుగ్గొండి మండలంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్న 3 వైన్స్ దుకాణాలు.

# నర్సంపేట డివిజన్‌లో మద్యం మాఫియా?



- బెల్ట్ షాపుల పేరుతో గ్రామాల్లో విస్తరించి ఏరులై పారుతున్న మద్యం
- ఎమ్మార్పీకి మించి ధరలు వసూలు చేస్తున్న వ్యాపారులు
- రూమ్ పర్మిట్ పేరుతో బార్‌ల మాదిరిగా మారిన మద్యం దుకాణాలు

## ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు

- నల్లబెల్లి, చెన్నారావుపేట మండలాల్లో బ్రాండ్ షాపుల చిత్ర విచిత్రం
- ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై ఆరోపణలు..

12 లో


మద్యం అధిక ధరల అమ్మకాలపై
చర్యలెప్పుడు




# రోడ్డున పడ్డ ఆకేరు వాగు ఇసుక లోడింగ్ కార్మికులు

- వేలాది కుటుంబాలకి జీవనాధారం – ఆకేరువాగు ఇసుక లోడింగ్
- సమగ్ర కార్యాచరణ లేకుండా ఇసుక పాలసీ
- పాలసీలు ప్రజల కోసం ఉండాలి… ప్రజలపై భారంగా కాకూడదు.
- ఎమ్మెల్యే స్వరం – ఫలితం ఎక్కడ?

నేటిధాత్రి, అయినవోలు:
వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల మీదుగా ప్రవహించే ఆకేరువాగు పరిసర ప్రాంతాలు వేలాది పేద కుటుంబాల జీవనాధారంగా నిలిచాయి. వర్షాకాలంలో పొలాల్లో పేరుకుపోయే మట్టి, ఇసుకను ఫిల్టర్ చేసి అమ్మడం సుమారు 5,000 కుటుంబాలకు ఉపాధి మార్గం. కానీ సమగ్ర ఆలోచన లేకుండా తీసుకొచ్చిన ఇసుక పాలసీ కారణంగా ఈ జీవన విధానం ఒక్కసారిగా సంక్షోభంలో పడింది.

### ఫిల్టర్ ఇసుక – చిన్న పని, పెద్ద ఆధారం

ఆకేరువాగులో సహజంగా ఇసుక లభించకపోయినా, వర్షాల వల్ల పొలాల్లో పేరుకుపోయే మట్టిని ఫిల్టర్ చేసి ఉపయోగించే ఇసుకగా మార్చడం స్థానికుల వినూత్న జీవన మార్గం. ఈ ఇసుకను ఇళ్ల నిర్మాణానికి కాకుండా టైల్స్ కింద, బాత్రూంల నిర్మాణంలో వంటి అవసరాలకు వినియోగిస్తారు. ఒక ట్రాక్టర్ ఇసుక అమ్మితే సుమారు వెయ్యి రూపాయల ఆదాయం వస్తుంది---ఇది పేద కుటుంబాలకు ప్రాణాధారం.

### బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావం

ఈ వృత్తిపై ఆధారపడిన వారిలో ఎక్కువగా దళితులు, ఎస్టీలు, బీసీ వర్గాలకు చెందినవారే. ఫైనాన్స్ ద్వారా ట్రాక్టర్లు కొనుగోలు చేసి, అప్పులు చేసి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం

12 లో



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



ఆదివారం 5-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 08 రూ॥ 6.00



22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ

**కట్టా శివ సుబ్రహ్మణ్యం**

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ

**కట్టా రాఘవేందర్ రావ్**

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034










# Nitin Gadkari : A Man Free Of Controversy and Without Enemios

## Holds a Record for managing the same Ministry for eleven consecutive years

- Acclaimed as the "Expressway Man of India."
- National highway construction has reached a pace of 30 kilometres per day.
- Under his leadership, the NHAI secured a place in the Guinness Book of World Records.
- A man without enemies, he has earned praise even from the opposition.
- National High-Speed Corridors have witnessed a staggering 2,560% growth.
- A staunch proponent of privatization.

HYDERABAD, NETIDHATHRI :

Nitin Jairam Gadkari currently serves as the 40th Union Minister for Road Transport and Highways. A remarkable distinction is that, since 2014—spanning eleven years to date—he has continuously managed the same ministry. By virtue of steering a single ministry across three consecutive terms, he stands as one of the most senior leaders within the BJP. He served as the party's National President between 2009 and 2013. A lawyer by profession, he currently represents the Nagpur parliamentary constituency in the Lok Sabha. In the past, he has served as a minister for various portfolios, including Water Resources, River Development, Shipping, Rural Development, and MSME. The media frequently refers to Nitin Gadkari as the "Expressway Man of India." He was, in particular, the driving force behind the construction of the Mumbai-Pune Expressway. Subsequently, similar expressway projects were undertaken across various regions of the country under his leadership. The World Economic Forum has recognized him as the "Pioneer of Public-Private Partnerships" in the roads sector. During his tenure as the Minister of Road Transport and Highways, the country's national highways expanded by 60%, evolving into the second-largest highway network in the world.

The highway network, which stood at 91,287 kilometers in 2014, expanded to 146,194 kilometers by 2024. National High-Speed Corridors witnessed a staggering growth of 2,560%; specifically, from a mere 93 kilometers in 2014, they reached 2,474 kilometers by 2024. National Highways with four or more lanes (excluding High-Speed Corridors) expanded from 18,278 km in 2014 to 45,947 km in 2024. Nitin Gadkari was born on May 27, 1957, in Nagpur, into a Marathi Brahmin family. Nitin Gadkari's wife is Kanchan Gadkari. The couple has three children. Their eldest son, Nikhil, is married to Rutuja Pathak. Their second son, Sarang Gadkari, is married to Madhura Rode. Their family is strictly vegetarian. During his youth, he served as a leader in the Bharatiya Yuva Morcha and the Akhil Bharatiya Vidyarthi Parishad. He completed his M.Com and LL.B. degrees from Nagpur University. He maintains excellent relations even with leaders of opposition parties. Opposition leaders, too, often commend his conduct within Parliament. Between 1995 and 1999, he served as the Minister for Public Works in Maharashtra and also as the President of the Maharashtra unit of the BJP. Gadkari is a staunch proponent of privatization. He engaged in discussions with numerous private entities and investors, successfully channelling substantial funds toward privatization initiatives. Consequently, the Maharashtra government allocated 7 billion rupees specifically for improving rural connectivity. Against this backdrop, within the next four years, 98% of the population in Maharashtra is expected to gain access to all-weather roads. Under this project, 13,736 remote villages across Maharashtra are set to be connected. It is noteworthy that, since the country's independence, these villages had previously lacked any road connectivity. A remarkable outcome of this road connectivity is the transformation of the Melghat-Dharni region in the Amravati district—an area that had long suffered from severe malnutrition and a lack of adequate medical aid—into a region where healthcare services are now readily accessible, effectively shedding its status as a malnutrition-prone zone. Gadkari is the architect behind the Pradhan Mantri Gram Sadak Yojana (Prime Minister's Rural Roads Scheme). Recognized as an effective parliamentarian, he received the prestigious Late Madhavrao Limaye Award from the Nashik Public Library. Having held various public offices in Maharashtra, he has contributed immensely to the development of the state. Nitin Gadkari assumed office as the party's National President in December 2009—a critical juncture when the BJP had suffered defeats in the Lok Sabha elections on two consecutive occasions. Co-authored with Tuhin Sinha, his book India Aspires provides a detailed exposition of his development models. In it, he clearly outlines his vision on topics such as the utilization of green energy as an alternative to fossil fuels, as well as waste management. He firmly asserts that the principles of Deendayal Upadhyaya are indispensable for the upliftment of the underprivileged. He continued to serve as the party president until January 2013. In May 2014, he assumed office as the Union Minister for Transport and Highways. When he took charge, the pace of national highway construction stood at just 2 kilometers per day. He implemented measures to accelerate this pace, increasing it to 16.5 kilometers per day in his first year, 21 kilometers in the second year, and reaching 30 kilometers per day by 2018. During his tenure, one percent of the one trillion rupees allocated for these projects was specifically earmarked for tree plantation and beautification initiatives. Continuing in the same portfolio during his second term, he further boosted the pace of national highway construction to 36 kilometers per day in 2019. Consequently, he set a target of constructing 68 kilometers of highways per day. His ultimate objective is to achieve Atmanirbhar Bharat (Self-Reliant India) in the energy sector. As part of this initiative, it is noteworthy that he arrived at Parliament driving a Toyota Mirai—an FCEV powered by hydrogen fuel. Gadkari's initiatives—such as blending ethanol with gasoline in petrol, and promoting the process of incorporating plastic into asphalt and bitumen roads—have garnered praise from both the ruling and opposition parties. He spearheaded the 'Namami Gange' project. During his tenure, the National Highways Authority of India (NHAI) achieved a place in the Guinness Book of World Records for the rapid pace of road construction. Cutting across party lines, he is widely acclaimed as the "Development Man." The 'Bharat New Car Assessment Program' (Bharat NCAP), which he initiated, garnered praise from all quarters, irrespective of political affiliation. Under this program, the inclusion of six airbags was made mandatory to ensure enhanced safety for car passengers. However, this decision drew the ire of certain automobile manufacturing companies. Gadkari annually organizes the "Khasdar Sanskrutik Mahotsav." This festival features a diverse array of programs showcasing India's rich cultural heritage, traditional arts, music, and dance. Gadkari has officially registered himself as an "agriculturist." He established a company named "Ketaki Overseas," which specializes in exporting fruits to international markets. Under the umbrella of his group, there are 17 sugarcane plantations located in the Vidarbha region. He founded 'Puri Power and Sugar Limited' (currently known as the Puri Group) in 1995.

Currently, under his leadership, work is underway on several key highway projects across the country: 1. Delhi-Mumbai Expressway: Upon its completion, the travel time between these two cities is expected to be reduced from 24 hours to 12 hours. 2. The objective of this project is to construct a network of national highways spanning 35,000 kilometers across the nation. It focuses primarily on economic corridors and border roads. 3. Asia's longest bi-directional tunnel is being constructed between Srinagar and Leh to facilitate travel under all weather conditions. 4. Green Highways: Emphasis is being placed on planting trees along roadways and constructing eco-friendly roads. 5. Multi-modal Logistics Parks: Modern logistics parks are being established along major routes across the country to reduce freight transportation costs.





# మహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేద్దాం

**బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ లు అంబాల రాజేందర్, మామిడిపెల్లి బాపయ్య..**

ఓదెల(పెద్దపల్లి జిల్లా)నేటిధాత్రి:
ఓదెల మండలం పోత్కపెల్లి లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావరణలో పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండు గలా ఘనంగా నిర్వహించుకుందామని పెద్దపల్లి జిల్లా జయంతోత్సవాల కమిటీ పిలుపునిచ్చింది. ఈరోజు పోత్కపెల్లి లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా పెద్దసంఖ్యలో హాజ రై విజయవంతం చేయాలన్నారు. కమాన్ చౌరస్తా నుంచి కోలాటం, దప్పు సప్పుడులతో అంబేద్కర్, జగ్జీవన్రామ్ విగ్రహల వరకు భారీ ర్యాలీ నిర్వ హిస్తున్నామని తెలిపారు. ప్రతి పల్లె నుంచి ఆయా రోజుల్లో జిల్లా కేంద్రం లో నిర్వహించే వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై, ఘన నివాళి అర్పించాలని కోరారు. వివిధ ప్రజాసంఘాల నేతలు, సర్పంచ్ లు, కౌన్సి లర్లు, కార్పొరేటర్న్, వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరై వారిని సర్మిం చుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయర మణరావు, మంత్రులు అల్లూరి లక్ష్మణ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు సైతం హా జరు కావాలని జయంతోత్సవ కమిటీ తరుపున ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ చైర్మెన్ అంబాల రాజేందర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడిపెల్లి బాపయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందశీ, అంబాల కొమురయ్య, శనిగరం కుమార్ ,కుక్క అశోక్, బొంకూరి నరేందర్, కుక్క శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూత్ లో బీజేపీ పార్టీ జెండా ఎగురవేయాలి

**బీజేపీ మండల పార్టీ అధ్య క్షుడు నరహరిశెట్టి రామ కృష్ణ**

శాయంపేట, నేటిధాత్రి:
ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపనదినోత్సవ సంద ర్భంగా దేశ వ్యాప్తంగా ప్రతి కార్యకర్తకు గర్వ కారణమని పేర్కొన్నారు. పార్టీ దేశాభివృ ద్ధి, జాతీయత, ప్రజాసేవలక్ష్యా లతో ముందుకు సాగుతూ కోట్లాది ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలిపారు మండ లంలోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ పట్ల మన అంకిత భావా న్ని చాటుకో వాలని సూచిం చారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రతి బూత్ పరిధిలో కార్యకర్తలు సమన్వయంతో పని చేసి, పార్టీ జెండా ఎగుర వేసే కార్య క్రమాన్ని విజయ వంతంచేయా లని అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త తమ ఇంటిపై కూడా బీజేపీ జెండా కట్టుకోవాలని, ఇది పార్టీ పట్ల గౌరవం మాత్ర మే కాకుండా, ప్రజలకు ఒక స్ఫూర్తిగా నిలు స్తుందని తెలిపారు ఈ కార్య



క్రమం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి మరింత దోహ దం పడుతుందని అభి ప్రాయపడ్డారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. యువత, మహి ళలు, రైతులు, కార్మికులు వంటి ప్రతి వర్గం ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూ త్‌లో కనీసం పది మంది కార్యకర్తలు పాల్గొని, ఉత్సాహభరితంగా జెండా ఆవి ష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ వేడుకలు కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, పార్టీ పట్ల మన నిబద్ధతను, దేశాభి మానం ప్రతిబింబించేలా జరగాలని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో ముందుకు సాగితే మండలంలో పార్టీ మరింత బలపడుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.
మండలంలోని ప్రతి కార్యకర్త, నాయకులు, అభిమానం గల ప్రజలు అందరూ ఈ కార్య క్రమంలో చురుకుగా పాల్గొని విజయ వంతం చేయాలని నరహరిశెట్టి రామకృష్ణ కోరడమైనది.

# ఎస్టిపిపిలో సింగరేణి సీఎంఓ పర్యటన



జైపూర్,నేటిధాత్రి:
సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సిఎంఓ) కిరణ్ రాజ్ కుమార్ శనివారం ఎస్టిపిపి ని సందర్శించారు. ప్లాంట్ ఈడీ సిహెచ్ చిరంజీవి,జీఎం ఎం. నరసింహారావు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా డిస్పెన్సరీని తనిఖీ చేసిన ఆయన,రోగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించి,త్వరలోనే ఇక్కడ క్యాజువాలిటీ విభాగాన్ని ఏర్పాటు చేస్తామని,అలాగే ఉ ద్యోగులు,కాంట్రాక్టు కార్మికులు పిఎంఈ,ఐఎంఈ పరీక్షల కోసం ఇతర ఏరియా ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అన్ని పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్వీస్ బిల్డింగ్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొనగా,జీఎం మదన్ మోహన్, డీజీఎం కిరణ్ బాబు (పర్సనల్), డీజీఎం ధారావత్ పంతుల, డిప్యూటీ సీఎంఓ రమేష్ బాబు,ఇతర ఉన్నతాధికారులు,వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరకాలలో 'స్పెషల్ లస్సీ'కి మంచి డిమాండ్

**ఎండాకాలంలో చల్లని ఉపశమనం**




పరకాల,నేటిధాత్రి
పట్టణంలో ఎండాకాలం తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో చల్లని పానీయాలకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ వ్యాపారి ఏర్పాటు చేసిన "స్పెషల్ లస్సీ" స్టాల్ ప్రజలను ఆకట్టుకుంటోంది. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ఈ స్టాల్ వద్ద తాజా పెరుగు,నాణ్యమైన పదార్థాలతో తయారు చేస్తున్న లస్సీ వినియోగదారులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా "కళాకంద్ లస్సీ"ను కేవలం 30 రూపాయలకుకి అందించడం విశేషం. తక్కువ ధరలో చల్లని పానీయం లభించడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలివస్తున్నారు. ఎండలో అలసటతో వచ్చిన ప్రజలు లస్సీ, పండ్ల జ్యూస్ తాగుతూ తక్షణ ఉపశమనం పొందుతున్నారు. స్థానికులు,ప్రయాణికులు,యువత ఈ స్టాల్ వద్ద నిలబడి లస్సీ సేవిస్తున్నారు. వ్యాపారి మాట్లాడుతూ నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ శుభ్రతతో పానీయాలు అందిస్తున్నామని తెలిపారు. ఇలాంటి చిన్న వ్యాపారాలు ఎండాకాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించడమే కాకుండా,వ్యాపారులకు ఉపాధి మార్గంగా నిలుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# యాదగిరిగుట్ట గిరి ప్రదక్షణకు అధిక సంఖ్యలో భక్తులు



నేటిధాత్రి, యాదగిరిగుట్ట:
యాదగిరిగుట్ట యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానమునందు శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు భారీగా గిరిప్రదక్షిణ చేశారు.
తెల్లవారుజామున సుమారు ఐదు నుంచి ఐదున్నర గంటలకు కొండెక్కింద వైకుంఠ ద్వారం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభించి సుమారు మూడు కిలోమీటర్లు మేర సాగే ఈ ప్రదక్షిణలో భక్తులు గోవింద నామస్మరణతో పాల్గొన్నారు.
పూర్తి వివరాలు: సాధారణంగా స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున ముఖ్యంగా ప్రతినెల ఒక నిర్దిష్ట రోజున ఈ కార్యక్రమం జరుగుతుంది. యాదగిరిగుట్ట చుట్టూ ప్రధాన ఘాట్ రోడ్డు ఇతర రహదారుల ద్వారా భక్తులు నడుస్తారు మరియు గిరి ప్రదక్షణ మార్గం కలదు. భక్తులు కొండ కింద పాదాల వద్ద నుండి ప్రదక్షణ ప్రారంభించి సుమారు మూడు కిలోమీటర్లు ప్రదక్షణ పూర్తి చేసి తిరిగి కొండ ఎక్కి స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయ యాజమాన్యం మరియు అధికారులు తాగునీటి ఇతర సౌకర్యాలు కల్పిస్తారు మరియు పోలీస్ శాఖ వారు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాటు చేస్తారు.

# కిడ్స్ మార్ట్ బట్టల షాపు ప్రారంభం



పరకాల,నేటిధాత్రి
పట్టణంలో శనివారం కొత్తగా "కిడ్స్ మార్ట్" బట్టల షాపును శనివారం ప్రారంభమయ్యింది. చిన్నారుల కోసం నూతన ఫ్యాషన్ దుస్తులు అందుబాటులోకి తీసుకురావడం కోసం షాపును ప్రారంభించినట్లు నిర్వాహకులు రాజు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి,మున్సిపాలిటీ చైర్మన్ పావుశెట్టి సునీల్,9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కత్తిరించి షాపును ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో ఇటువంటి వ్యాపారాలు ప్రారంభం కావడం అభివృద్ధికి సంకేతమని షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "రన్ ఫర్ జీసస్"

**పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు**



పరకాల,నేటిధాత్రి:
పట్టణంలో పరకాల మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఉదయం "రన్ ఫర్ జీసస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎల్ఐసి ఆఫీస్ నుండి ఆర్టీసీ డిపో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శాంతియుతంగా కొనసాగింది. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు, యువత,మహిళలు అధిక సంఖ్యలో హాజరై ప్రార్థనలు, కీర్తనలు చేస్తూ భక్తులు ఏసుక్రీస్తు సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రేమ, శాంతి,త్యాగం అనే యేసు బోధనలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పాస్టర్లు సూచించారు. ఈ సందర్భంగా పాస్టర్ లు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజున యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరించుకోవాలని, ఈస్టర్ పండుగ ద్వారా ఆయన పునరుత్థానం మనకు ఆశ, విశ్వాసాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి




రాష్ట్ర కమిటీ ఎస్సీ విభాగం వైస్- చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్,11 వ వార్డు కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్,పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్ఎల్ దేవదాస్, సెక్రటరీ శ్యాంపాల్,అడ్వైజర్లు సాల్మన్,మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్,డేవిడ్ పాల్,ఆర్.ఎస్ పాల్,సత్యం పాస్టర్,మహేందర్ పాస్టర్, కొర్నీల్,కోటేశ్వర్,సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చ్ ఫాదర్ రెవరెండ్.సుధాకర్,మిషనరీ ఇంచార్జ్ రెవరెండ్.ప్రతీష్ బాబు,జయరాజు,ఎలిషా, మనోహర్ పాస్టర్లు,క్రైస్తవులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, నేటిధాత్రి:
దుగ్గొండి మండలంలోని చలపర్తి గ్రామంలో బోషెట్టి అరుణ--సుధాకర్ కుమారుడు రాకేష్ మరియు పట్టేం లావణ్య--శ్రీనివాస్ కుమార్తె అక్షిత వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, యూత్ నియోజకవర్గ కన్వీనర్ ఎన్నారై రాజ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుఖినే రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ ముదురుకోల శారద కృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు రాంబాబు, గ్రామ పార్టీ



అధ్యక్షుడు కొండ్లె శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ నల్ల రంగారెడ్డి, పార్టీ నాయకులు నల్ల కమలాకర్ రెడ్డి, నల్ల నర్సిరెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ అంకేశ్వరపు నరసింహస్వామి, వార్డ్ మెంబర్ జన్ను ప్రమీల సాంబయ్య, కొండ్లె లక్ష్మణ్ బాబు, చెల్లోజు రాజు, యూత్ అధ్యక్షుడు బోశెట్టి రంజిత్ కుమార్, పట్టేం అక్షయ్ తదితరులు పాల్గొన్నారు. వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు, గ్రామ పెద్దలు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భాషా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్




నర్సంపేట,నేటిధాత్రి:
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణంలోని బాయ్స్ హై స్కూల్‌లో నిర్వహించిన భారతీయ భాషా దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు అస్థిత్వానికి పునాది అని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు మరియు యువత మాతృభాషలో పట్టు సాధించడం ద్వారా సృజనాత్మకత మెరుగుపడుతుందని తెలిపారు. ఉపాధి కోసం ఇంగ్లీష్ భాషను నేర్చుకోవచ్చని, అయితే తెలుగు భాష మన జీవితం మరియు సంస్కృతికి సంబంధించినదని, తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని చెబుతూ తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చైర్‌పర్సన్,అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ మల్లం నవీన్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డున పడ్డ ఆకేరు వాగు ఇసుక లోడింగ్ కార్మికులు

నేటిధాత్రి, అయినవోలు:
వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల మీదుగా ప్రవహించే ఆకేరువాగు పరిసర ప్రాంతాలు వేలాది పేద కుటుంబాల జీవనాధారంగా నిలిచాయి. వర్షాకాలంలో పొలాల్లో పేరుకుపోయే మట్టి, ఇసుకను ఫిల్టర్ చేసి అమ్మడం సుమారు 5,000 కుటుంబాలకు ఉపాధి మార్గం. కానీ సమగ్ర ఆలోచన లేకుండా తీసుకొచ్చిన ఇసుక పాలసీ కారణంగా ఈ జీవన విధానం ఒక్కసారిగా సంక్షోభంలో పడింది.

## ఫిల్టర్ ఇసుక – చిన్న పని, పెద్ద ఆధారం

ఆకేరువాగులో సహజంగా ఇసుక లభించకపోయినా, వర్షాల వల్ల పొలాల్లో పేరుకుపోయే మట్టిని ఫిల్టర్ చేసి ఉపయోగించే ఇసుకగా మార్చడం స్థానికుల వినూత్న జీవన మార్గం. ఈ ఇసుకను ఇళ్ల నిర్మాణానికి కాకుండా టైల్స్ కింద, బాత్రూంల నిర్మాణంలో వంటి అవసరాలకు వినియోగిస్తారు. ఒక ట్రాక్టర్ ఇసుక అమ్మితే సుమారు వెయ్యి రూపాయల ఆదాయం వస్తుంది---ఇది పేద కుటుంబాలకు ప్రాణాధారం.

## బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావం

ఈ వృత్తిపై ఆధారపడిన వారిలో ఎక్కువగా దళితులు, ఎస్టీలు, బీసీ వర్గాలకు చెందినవారే. ఫైనాన్స్ ద్వారా ట్రాక్టర్లు కొనుగోలు చేసి, అప్పులు చేసి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పాలసీ కారణంగా ఈ ఉపాధి నిలిచిపోవడంతో వారు అప్పుల బారిన పడి, జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది.

## దొంగలపై కట్టడి – కానీ పేదలపై భారమా?

ప్రభుత్వం తీసుకువచ్చిన ఇసుక పాలసీ అక్రమ రవాణాను తగ్గించడంలో కొంతవరకు ఫలితమిచ్చింది. కానీ అదే సమయంలో ఫిల్టర్ ఇసుకపై ఆధారపడిన నిజమైన కార్మికులను కూడా ఒకే తాటిపై కొట్టి వారి జీవనోపాధిని దెబ్బతీసింది. దొంగలను అరికట్టడం అవసరం కానీ, పేదల పొట్టను కొట్టడం న్యాయమా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

## ఎమ్మెల్యే స్వరం –ఫలితం ఎక్కడ?

స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీ వేదికగా ఈ సమస్యను ప్రస్తావించినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం కనిపించకపోవడం బాధాకరం. ప్రజా సమస్యలను సభలో వినిపించడం ఒక దశ అయితే, వాటికి పరిష్కారం తీసుకురావడం అసలు లక్ష్యం కావాలి

## గ్రామపంచాయతీ ఆధారిత పరిష్కారం అవసరం

ఈ సమస్యకు సరైన పరిష్కారం గ్రామపంచాయతీ స్థాయిలో అనుమతులు ఇవ్వడం. రాయల్టీ చెల్లించే విధానం ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామపంచాయతీలకు ఆదాయం కూడా వస్తుంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ గ్రామస్థాయిలో ఉండాలి.

## సంక్షేమం అంటే ఉపాధి రక్షణ కూడా

సంక్షేమ పథకాలు పేదల పొట్ట నింపేలా ఉండాలి కానీ, వారి ఉపాధిని నాశనం చేసేలా కాకూడదు. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలే నష్టపోతున్నారు. ఇందిరమ్మ వంటి పథకాల లబ్ధిదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రభుత్వం వెంటనే స్పందించాలి

ఇసుక పాలసీ అమలు చేయడం ముందు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు, స్థానిక పరిస్థితులు, బలహీన వర్గాల అవసరాలు పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికే వేలాది



- వేలాది కుటుంబాలకి జీవనాధారం – ఆకేరువాగు ఇసుక లోడింగ్
- సమగ్ర కార్యాచరణ లేకుండా ఇసుక పాలసీ
- పాలసీలు ప్రజల కోసం ఉండాలి... ప్రజలపై భారంగా కాకూడదు.
- ఎమ్మెల్యే స్వరం – ఫలితం ఎక్కడ?

కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇంకా ఆలస్యం చేస్తే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది.
ఆకేరువాగు కార్మికుల సమస్య కేవలం ఒక ప్రాంత సమస్య కాదు---ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పేదల జీవన హక్కుల సమస్య. ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన, ప్రజానుకూల విధానాన్ని తీసుకురాకపోతే, ఈ సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశముంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ లో విఫలం

**రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ఈటెల రాజేందర్ తీవ్ర విమర్శలు**



వరంగల్, నేటిధాత్రి:
వరంగల్ నగరంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతోందని ఆయన ఆరోపించారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ పనితీరు "కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్టుంది" అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.
చట్టసభపై ప్రజలకు విశ్వాసం తగ్గిపోయిందని పేర్కొన్న ఆయన, భూకామాంధులు ప్రభుత్వంతో కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో దోచుకున్న నిధులను ఇతర రాష్ట్రాలకు తరలించే ఆలోచనల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని విమర్శించారు.
"హైడ్రా" పేరుతో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందని ఆరోపించిన ఈటెల రాజేందర్, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**●99 రోజుల కార్యచరణ అమలు**

**●అన్ని శాఖల అధికారులచే నిర్వాహణ**






శాయంపేట నేటిధాత్రి:

శాయంపేటమండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల కార్యచరణకు అమలు చేసిన ప్రభుత్వం సిద్ధమైంది మండలంలోని పలు గ్రామాల్లో వార్డు సభలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిద్దాం 10 వారాలపాటు వారిని ఒక ప్రత్యేక విభాగంశాఖ కార్య క్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టనుంది లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి లక్ష్యంగా పెట్టుకుంది ఇందిరా మహిళా శక్తి కింద కొత్తగా వ్యాపార అభివృద్ధికి అవకాశాలు గుర్తించడంతో పాటు అన్ని గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి భవ నాలను ప్రారంభించనుంది 99 రోజుల కార్యక్రమాన్ని సర్పం చులు ఎమ్మెల్యేలు ఎంపీ వరకు ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములను చేయనుంది మండల గ్రామాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలను వివరించనుంది రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ముందస్తు ఉత్సవంగా మార్చి 6 నుంచి ఈ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు ఇందులో అన్ని శాఖల వాళ్ళని మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు 5 అంచెల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమాల్లో పౌర సేవలను ముడిపడిన అన్ని శాఖల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది ప్రభుత్వ కార్యక్రమాల్లో పెండింగ్ దస్త్రాలను పరిష్కరిస్తారు

**ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి నిర్వహణ**

సీఎం రేవంత్ రెడ్డి నేతృ త్వంలో ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామ వార్డుల సభలను నిర్వహించింది 2025 జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా మూడు రోజులపాటు రెండోసారి ఈ కార్యక్రమం చేపట్టింది. ఇప్ప టికే రెండుసార్లు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు ల సభ ద్వారా ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు చేరింది ఆర్జీలు స్వీకరించడంతోపాటు క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని రెండు విడతల్లో ప్రజల నుంచి వచ్చిన సూచ నలు సలహాలు ఆర్జీల ఆధా రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసింది ఇప్పుడు మూడోసారి నిర్వహిస్తోంది.

**పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో నిర్వహణ**

ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఫలితాలపై క్షేత్రస్థా యిలో ప్రభావం నిర్వహించ డం తోపాటు అర్హులైన వారందరికీ పథకాలు

అందేలా గ్రామ వార్డు సభలు జరుగు తాయి విద్యా వ్యవస్థలో తీసుకొస్తు న్న సంస్కరణలు వైద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలు ఆసుప త్రులను తీర్చిదిద్ది ప్రణాళికను ప్రజలకు వివరిస్తారు సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచ డం వివరిస్తారు ఇండ్ల స్థలాలు ఉండి ఇండ్లు లేని నిరుపేదలం దరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణం ఆర్థిక సహాయం అందిం చాలన్న ప్రభుత్వం లక్ష్యంగా నూరు శాతం అమలు చేయడం అర్హులైన కుటుం బాలకు రేషన్ కార్డులు పంపిణీ ఇది నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అమలు చేయనుంది యువత నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి కల్పన కార్యక్రమాల 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ద్వారా చేపట్టనుంది

**ఏ వారం.... ఏ అంశం**

మొదటివారం: మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు గ్రామాభివృద్ధి

రెండవ వారం: ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య రంగం

మూడవ వారం; ఏప్రిల్ 13 నుంచి 18 వరకు ఆలైవ్ ఆ లైవ్

నాలుగో వారం: ఏప్రిల్ 20 నుంచి 25 వరకు సంక్షేమం

ఐదవ వారం: ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు పిల్లల భద్రత, డ్రగ్స్ అడ్డుకట్ట

ఆరవ వారం: మే 4 నుంచి 9 వరకు రైతు సంక్షేమం

ఏడవ వారం: మే 11 నుంచి 16 వరకు విద్య

ఎనిమిదవ వారం: మే 18 నుంచి 23 వరకు యువత క్రీడలు

9వవారం: మే 25 నుండి 30 వరకు మహిళా సంక్షేమం

10వవారం: జూన్ 1 నుండి 6 వరకు పర్యావరణం.

అన్ని శాఖలలో ఉన్న అధికారులు 99వరోజుల ప్రణాళికలో భాగంగా భాగస్వాములుగా పాల్గొని ప్రజలకు పథకాలు అందేలా కృషి చేయాలని ప్రభుత్వం నిర్వహిస్తోంది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



తంగళ్ళపల్లి నేటిధాత్రి :

తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ గ్రామ పంచాయతీలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. గ్రామ సర్పంచ్ రచన మధుకర్ చేతిలో మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో నిరుపేదలకు వైద్యం చేయించు.కోలేని అత్యవసర పరిస్థితుల్లో వైద్యం చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో అండగా ఉ ంటుందని. తెలియజేస్తూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పదంలో ముందు చాలని ఉద్దేశంతో. రాష్ట్రంలో అనేక.సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే.గ్రామంలో నీ.పాము కోటేష్.కి.(29.000) రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డికి. మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జల గం ప్రవీణ్ కి. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. గ్రామ శాఖ అధ్యక్షులు. కొంపెల్లి శ్యామ్. గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్. ఉపసర్పంచ్ కొండ శ్రీకాంత్. నోముల శ్రీనివాస్. జింగిటి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# లింగ నిర్ధారణపై కఠిన చర్యలు




**వరంగల్ సీపీ హెచ్చరిక**

వరంగల్, నేటిధాత్రి:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ మేరకు కమిషనరేట్ పరిధిలో చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, వెల్లడించడం లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా ఈ విధమైన అక్రమ చర్యలు ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

ఎక్కడైనా లింగ నిర్ధారణ జరుగుతున్నట్టు గమనిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, కంట్రోల్ రూమ్ నంబర్ 8712685257కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

## ఇల్లందు,కొమరారం, శెట్టుపల్లి మీదుగా

# గుండాలకు రెండు బస్ సర్వీసులు



గుండాల,నేటిధాత్రి :

ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇల్లందు పట్టణం నుండి గుండాల మండల కేంద్రానికి వయా కొమరారం, శెట్టుపల్లి, శంబునిగూడెం ఎన్నెలబైల్ గ్రామ పంచాయతీ ల మీదుగా ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తానని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం గత సంవత్సరం లోనే బస్ సౌకర్యం కల్పించారు. రోజుకు ఒకేసారి కాకుండా మధ్యాహ్న సమయంలో కూడా ఒక సర్వీస్ కావాలని ఆ ప్రాంత ప్రజలు కోరగా సంబంధిత మంత్రి ని అభ్యర్థించి శనివారం నుండి మధ్యాహ్నం సర్వీస్ ని కూడా సాంక్షన్ చేపించారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం నుండి గుండాల మండల కేంద్రానికి వయా సంపత్ నగర్, అనంతోగు, మామకన్ను, ముత్తాపురం గ్రామ పంచాయతీ కేంద్రాల మీదుగా రోజు రెండు సర్వీస్ లు కావాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది. మారుమూల ప్రాంతం గిరిజన ప్రాంత ప్రజల కోరిక నెరవేర్చిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు గుండాల మండల ప్రజల తరుపున పిఎస్ఆర్,పీవీఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఎస్కె ఖదీర్ ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## వాసవి జ్ఞాపకార్థం విద్యార్థులకు

# ఉచిత పుస్తకాల పంపిణీ



నర్సంపేట,నేటిధాత్రి:

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మోడల్ ప్రాథమిక పాఠశాల (బొందబడి)లో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ పెద్ద కుమార్తె గిరగాని వాసవి 46వ జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం విద్యార్థులకు ఎక్కాల (టేబుల్స్) మరియు సాధారణ జ్ఞానం (జీ.కే) పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సదాశివుడు సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ తన కుమార్తె వాసవి జ్ఞాపకార్థంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, ఉపాధ్యాయులు ఎం. శ్రీకళ, ఎస్. మురళి, హసీనా, సరిత, శ్రీదేవి తదితరులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో

# ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



భూపాలపల్లి నేటిధాత్రి:

భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవేడు గ్రామంలో మార్కెడ్ సౌజన్యంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని పంటను విక్రయించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధరగా రూపాయలు 2400 చెల్లిస్తూ రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని మార్కెట్ యార్డులో తార్పాలింగ్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలం అధ్యక్షుడు రామచంద్రయ్య రవీందర్రావు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చందానగర్ పోస్ట్ ఆఫీస్ స్థల మార్పు

**●హుడా కాలనీ ప్రధాన రహదారిలో నూతన కార్యాలయం ప్రారంభం**

**●వినియోగదారులు సేవలను సద్వినియోగం చేసుకోవాలి: పోస్టల్ సూపరింటెండెంట్ అనన్య ప్రియ**






శేరిలింగంపల్లి, నేటి ధాత్రి:

చందానగర్ సబ్ పోస్ట్ ఆఫీస్ వినియోగదారుల సౌకర్యార్థం నూతన ప్రాంగణంలోకి మారింది. గతంలో పిజేఆర్ స్టేడియం లేన్ లో ఉన్న కార్యాలయాన్ని, హుడా కాలనీ ప్రధాన రహదారిలోని సాయిదీప హాస్పిటల్ ఎదురుగా ఉ న్న అమైరా ఎంక్లేవ్ భవనం (మొదటి అంతస్తు, ప్లాట్ నెం. 101) లోకి మార్చారు. ఈ సందర్భంగా శనివారం నూతన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఇండియన్ పోస్టల్ సర్వీసెస్ సికింద్రాబాద్ డివిజన్ సూపరింటెండెంట్ అనన్య ప్రియ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పెరుగుతున్న వినియోగదారుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వారికి మెరుగైన సేవలందించేందుకు విశాలమైన ప్రాంగణంలోకి కార్యాలయాన్ని మార్చినట్లు తెలిపారు. పోస్టల్ శాఖలో అందుబాటులో ఉన్న సుకన్య సమృద్ధి యోజన, పిపిఎఫ్ (గ్రాఫీ), ఎంఐఎస్ (వీ×ూ), ఆర్‌డీ (=ఐ) వంటి పొదుపు పథకాలతో పాటు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సేవలను ప్రజలు విరివిగా ఉ పయోగించుకోవాలని ఆమె సూచించారు.

?అంతేకాకుండా, పెన్షనర్ల కోసం లైఫ్ సర్టిఫికెట్ మరియు సామాన్యుల కోసం ఆధార్ సేవలు కూడా ఇక్కడ నిరంతరం అందుబాటులో ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ (ూూరూ) సాగర్ దండప్ప, చందానగర్ పోస్ట్ మాస్టర్ వెంకట్ గౌడ్, పోస్టల్ సిబ్బంది, స్థానిక నేతలు మరియు పెద్ద సంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నారు.

## గోకారం వారి పెళ్లి వేడుకలలో ప్లానింగ్

# బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి



వనపర్తి నేటిధాత్రి:

వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్ జి గార్డెన్లో గోకారం యాదమ్మ రమేష్ కూతురు ధరణి మనీష్ పెళ్లి వేడుకలలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ మేరకు పెళ్లి వేడుకలకు హాజరైనందుకు గోకారం రమేష్ చిన్నారెడ్డిని అభినందించారు .సామాజికవేత్త పోచ రవీందర్ రెడ్డి ఆర్యవైశ్య మహాసభ మాజీ నేత గోకారం రాజు గోకారం నాగిశెట్టి కాంగ్రెస్ పార్టీ నేత నరహరి నరేష్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేత నాగ బంది యాదగిరి చవ్వ పండరయ్య పూరి సురేష్ దొంత నందు పాలాది శ్రీనివాసులు మరిడి బద్రీనాథ్ ప్రముఖులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# పద్మావతి నగర్ అర్బన్ పార్క్ ఆపరిశుభ్రత రీల్స్ పై స్పందన.



**●పార్క్ కు ప్రత్యేక ఇద్దరు కామాటిలు కేటాయించాలి**

**●మున్సిపల్ చైర్పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు**

కోదాడ, నేటిధాత్రి:

పార్క్ సమస్య రీల్స్ చేసే వరకు తెస్తారా అంటూ అధికారుల పై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం. శనివారం కోదాడ మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో గల అర్బన్ పార్కు ను ఆమె పరిశీలించారు. పార్కులో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులకు ఆదేశించి పనులు పర్యవేక్షించి మాట్లాడారు.పార్క్ నిర్వహణకు ఇద్దరు ప్రత్యేక కామాటిలు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. గతంలో లక్షల రూపాయలు నిధులతో ఏర్పాటు చేసిన పార్క్ ఈ దుస్థితి కి చేరడం పై స్థానికులు ఆవేదన వ్యక్తం తెలిపారు. స్పందించిన చైర్ పర్సన్ పార్క్ లో అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామనీ ఆదేశించారు. స్థానిక వార్డు ఆఫీసర్ వార్డు పార్క్ పర్య వేక్షణ చేయాలన్నారు. మున్సిపల్ బడ్జెట్ కేటాయించి పిల్లలు ఆటలు ఆడే పరికరాలు, ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తామన్నారు. పార్క్ శుభ్రతపై స్థానిక కాలనీవాసులు తమ బాధ్యతగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మన పార్కు మన పరిశుభ్రత మన బాధ్యతగా నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ ప్రసాద్, మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి, నాయకులు ఖాజా తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ దోహదం




కేసముద్రం/ నేటి దాత్రి

విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందని ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజసేవ చేస్తూ విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచ్చని ఎన్ఎస్ఎస్ మాజీ డిపిఓ (డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్) కే సత్యనారాయణ అన్నారు. శనివారం కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడో రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా వారిని వివిధ కోణాల్లో తీర్చిదిద్దేందుకు ఎన్ఎస్ఎస్ దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు టెక్నాలజీ లోను మంచిని మాత్రమే స్వీకరించాలని ఆయన కోరారు. కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ దేవేంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుండి తమ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించడం

## గుండంపల్లి గ్రామంలో

# విద్యార్థులకు ఘన సన్మానం



మల్లాపూర్ ఏప్రిల్ 4 నేటి దాత్రి

2025-26 విద్యా సంవత్సరంలో గుండంపల్లి ప్రాథమిక పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు వివిధ గురుకులాల్లో సీట్లు సాధించిన సందర్భంగా, మల్లాపూర్ ఎస్సై అనిల్ గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థులు నైతిక విలువలను పాటిస్తూ సన్మార్గంలో ముందుకు సాగి, తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య , ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు, సిరికొండ గంగారెడ్డి, గున్నాల విజయ్,కాగు కిరణ్ గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరము



మల్లాపూర్, నేటిధాత్రి:

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేటలో ఈ నెల 10వ తేదీన లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ముత్యంపేట గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం లయన్స్ క్లబ్ చైర్మన్ రేవల్లి తిరుపతి, సర్పంచ్ తేలు నరేష్, ఉప సర్పంచ్ వంగ పోతయ్య, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ దామ రాజేష్, ఆర్ఐ రాజేష్, లైన్స్ క్లబ్ సభ్యులు సామల విష్ణు, మాజీ సర్పంచ్ మారు ఆనంద రెడ్డి తో పాటు పంచాయతీ పాలకవర్గము మరియు గ్రామాభివృద్ధి కమిటీ కంటి వైద్య శిబిరము కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# మానవత్వమే ప్రాణంగా హోప్ ఫౌండేషన్ సేవలు.

## కొండ విజయ్ కుమార్‌పై అభినందనల జల్లు





శేరిలింగంపల్లి, నేటిధాత్రి:
సమాజం పట్ల బాధ్యతతో, మానవతా దృక్పథంతో హోప్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు భేష్ అని పలువురు కొనియాడారు. చందానగర్ పరిధిలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం 178వ వారం అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ స్వయంగా విచ్చేసిన ప్రజలకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.
?ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ:"ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ అన్నదానానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు విచ్చేసి భోజనం చేయడం సంతోషంగా ఉంది. కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోప్ ఫౌండేషన్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే పరమావధిగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం" అని తెలిపారు.?సంస్థ చేస్తున్న నిరంతర కృషిని గుర్తించిన స్థానికులు మరియు అభిమానులు, చైర్మన్ విజయ్ కుమార్ గారితో పాటు ఫౌండేషన్ సభ్యులందరినీ ఈ సందర్భంగా ఘనంగా అభినందించారు. అన్నదానంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయడమే లక్ష్యమని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురుగుల మందు డబ్బా తో

## రైతు కుటుంబం ఆందోళన



కోదాడ, నేటిధాత్రి:
పురుగుల మందు డబ్బాలతో రైతు కుటుంబం పంట పొలంలో ఆవేదన వ్యక్తం. శనివారం స్థానిక పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి, మల్లు యేసు రెడ్డి, లకు శ్రీరంగాపురం గ్రామ శివారులో మూడు ఎకరాల పొలంలో చేతికొచ్చిన వరి పంటను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తో తొక్కి పంటను నాశనం చేయడం జరిగింది. కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా చేతికొచ్చిన పంటను నాశనం చేయడంతో బాధిత రైతు కుటుంబ సభ్యులు వాపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మరో రెండు రోజుల్లో చేతికోచ్చే పోలాన్ని ధ్వంసం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధిత రైతు కుటుంబ సభ్యులు పురుగుల మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. నేడు చేతికి వచ్చిన పంట పొలాన్నే తొక్కించారు. ఎవరూ లేని సమయంలో మాపై కూడా దాడులు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పంట పొలాన్ని ట్రాక్టర్లతో తొక్కించిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తూ. పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సుజాత పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- ఎస్.ఎఫ్.ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్
- పాఠశాలముందు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఎస్ఎఫ్ఐ ధర్నా



నేటిధాత్రి, చేవెళ్ల :
మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోనీ సుజాత ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులతో పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని ఎస్.ఎఫ్.ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ముందుగానే ఫీజులను అధికంగా పెంచడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థ అయిన సుజాత స్కూల్ దాదాపు 33 శాతం ఫీజులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి వసూలు చేయాలని చూస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల వద్ద ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డీఈఓ లకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మొయినాబాద్ మండల ఎంఈఓ వెంటనే సుజాత స్కూల్ ను విచారణ జరిపి పాఠశాల యాజమాన్యానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరవధికంగా ఆందోళన పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్,తల్లిదండ్రులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# టెస్కో టెండర్ వల్ల నష్టాలు.



- ఎమ్మెల్యేకు వినతి పత్రంఅందజేత
- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్.

చిట్యాల, నేటిదాత్రి :
తెలంగాణ రాష్ట్రంలో వేలాది కుటుంబాలకు ఆధారమైన చేనేత పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు మాచెర్ల మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.ప్రస్తుతం టెస్కో అమలు చేస్తున్న టెండర్ విధానం కారణంగా ధరల పోటీ పెరిగి, మధ్యవర్తులు తక్కువ ధరలకు పనులు దక్కించుకుంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల చేనేత కార్మికులకు తగిన కూలి అందక వారి జీవనోపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, ఈ విధానం వల్ల చిన్న చేనేత సహకార సంఘాలు పోటీలో నిలవలేక ఆర్థికంగా బలహీనపడుతున్నాయని, యువత ఈ వృత్తి నుంచి దూరమవుతున్నారని తెలిపారు. ఇది కొనసాగితే సంప్రదాయ చేనేత వృత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
కాబట్టి, చేనేత కార్మికులకు న్యాయమైన పారితోషికం కల్పించేలా, సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.
ముఖ్యంగా టెస్కో టెండర్ విధానాన్ని తక్షణమే పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి చేనేత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల మహేందర్, పద్మశాలి సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, రాజేష్, రవీందర్, పల్లవేని సంపత్, పెంట రంజిత్ కుమార్, పెంట వేణు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి గ్రామపంచాయతీలో

## ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమం



తంగళ్ళపల్లి , నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నీ. స్థానిక గ్రామపంచాయతీలో ఈరోజు ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా. తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం సూచన మేరకు చీవీజ. స్టడీ కరి కులం నిబంధన మేర కు ఈరోజు ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి జాటోత్. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి. కమ్యూనిటీ మెడిసిన్ ఫ్యాకల్టీ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ కృష్ణ జ్యోతి. ఎం ఎస్. డబ్ల్యు ఎం నిర్మల. తంగళ్ళపల్లి వైద్యాధికారి డాక్టర్ స్నేహ. వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల కిరణ్ కుటుంబాన్ని

## పరామర్శించిన ఈటల రాజేందర్



హన్మకొండ, నేటిధాత్రి:
పిట్టల కిరణ్ తల్లి మరణించిన విషాద వార్త తెలిసిన వెంటనే ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఖిలా వరంగల్ తూర్పు కోట లోని ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పిట్టల కిరణ్ కి ధైర్యం చెప్పి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం పిట్టల కిరణ్ తల్లి మల్లికాంబ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో సీతారాం నాయక్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వన్నాల శ్రీరాములు, డాక్టర్ కాళీప్రసాద్, ఎడ్ల అశోక్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి , మల్లా రెడ్డి తిరుపతి రెడ్డి, సంపత్ రావు, తూర్పుకోట ముదిరాజ్ పెద్దలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు

## గ్రహీతకు జన్మదిన వేడుకలు.



చిట్యాల, నేటిధాత్రి :
అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్యకుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలం కేంద్రంలో కేక్ కట్ చేయించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల సాంస్కృతిక కార్యదర్శి దాసరపు నరేష్ మండల ఉపాధ్యక్షులు దూడపాక సరోత్తం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజుధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపక నాగరాజు మండల ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ మిట్టపల్లి మిత్ర మండలి అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ వివిధ పత్రికల విలేకరులు గుర్రపు రాజమౌళి కట్కూరి శ్రీనివాస్ అంబేద్కర్ వాదులు కందే రమేష్ పుల్ల చందు మాదిగ జాగృతి మండల అధ్యక్షులు నదునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీర్వచన ఫోటోను అందజేస్తున్న ఆర్యవైశ్యులు



వనపర్తి, నేటిధాత్రి:
వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్ జి గార్డెన్లో గోకారం యాదమ్మ రమేష్ కూతురు ధరణి మనీష్ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీర్వచన ఫోటోను ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్ మహేష్ నూతన దంపతులు ధరణి మనీష్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేత నాగబంది యాదగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ నేత గోకారం కృష్ణమూర్తి రాజు గోకారంనాగిశెట్టీ చవ్వ పండరయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బచ్చు వెంకటేష్ నాగబంది యాదగిరి మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని నూతన దంపతులను ఆశీర్వదించారు

# కాంగ్రెస్ నాయకుల కమీషన్ ల కొరకు

## గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు

### 9 న మాజీ మంత్రి హరీష్ రావు సందర్శన



వనపర్తి నేటిధాత్రి:
1800కోట్ల రూపాయలు ప్రజా ధనము దోచుకోవడానికి కాంగ్రెస్ నాయకుల ప్రణాళికలు ఎం.ఎల్ .ఏ సలహాలు ఆపి,గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై స్పష్టత ఇవ్వాలనిగొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకుల వనపర్తి లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పోరాట సమితి నాయకులు దొడ్ల.రాములు,మహమూద్ మాట్లాడుతూఎదుల రిజర్వాయర్ ఓ.టి తూము ద్వారా సాగు నీళ్లు అందించడానికి అవకాశం ఉన్నా 1800కోట్ల రూపాయల ప్రతిపాదనలతో కాంగ్రెస్ నాయకులు కమిషన్లు దండుకోవడానికి ఎం.ఎల్.ఏ అండ్ కో ప్రయత్నిస్తుందని విమర్శించారు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం ద్వారా అనేక గ్రామాలు ముంపుకు గురికావడం కాక దాదాపు 1352ఎకరాలు సాగు భూమి పోతుందని తెలిపార 97రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యములో రైతులు,ప్రజలు దీక్షలు చేస్తున్న ఎం.ఎల్.ఏ కానీ అధికారులు కానీ స్పందించకపోవడం వెనుక ప్రభుత్వ పెద్దల ఒత్తిడే కారణం అని ఆరోపించారు.ప్రజల అభిప్రాయాలు నిమిత్తం లేకుండా రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదనలు చేపట్టడం దారుణమని వెంటనే ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,బి.బాలరాజు,తిరుపతయ్య,మాజీ సర్పంచులు రమేష్,సునీల్,శివరామ్ రెడ్డి,సేనావతి,కురుమతి రెడ్డి,తెప్ప.సురేష్,విజయ్ మోహన్,కృపాకర్ రెడ్డి,నిరంజన్,ప్రవీణ్ రెడ్డి,రామచంద్రయ్య,తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు ఈనెల 9 న సిద్ధిపెట ఎమ్మెల్యే రాష్ట్ర మాజి మంత్రి తన్నీరు హరీష్ రావు గొల్ల పల్లి చీర్కపల్లి నిర్మాణ వ్యతి రేఖ కమిటీ అఖిలపక్ష ధర్నా శిబిరాన్ని సందర్శిస్థారని వారు పేర్కొన్నారు

# మృతుడు రాగివేణు కుటుంబాన్ని

## పరామర్శించిన మాజీ ఎంపీ రావుల



వనపర్తి, నేటిధాత్రి:
ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాగి వేణు కుటుంబాన్ని మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు మృతుడు రాగివేణు కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పిస్తూ,అండగా ఉంటానని హామీ ఇచ్చారు అనంతరం రాగి వేణు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రావు ల వెంట గంధం బాలపేరు వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్ నే తలు సయ్యద్ జమీల్, ధర్మానాయక్, టిడిపి గౌస్, నందిమల్ల రమేష్, సయ్యద్ ముద్దసర్, అమరేందర్, మహమ్మద్ బషీర్, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్యలు లేకుండా

## చర్యలు తీసుకోవాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- వేసవి దృష్ట్యా మంచినీటి సరఫరాపై సమీక్షా



నర్సంపేట,నేటిధాత్రి:
రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులను ఆదేశించారు. నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులతో విడివిడిగా చర్చించి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ సురేందర్, పబ్లిక్ హెల్త్ ఈఈ సుచరణ్, ఆర్డీఓ ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్, అన్ని మండలాల తహసీల్దార్లు రవిచంద్రారెడ్డి,సమ్మక్క, ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు,అరుంధతి,మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, కౌన్సిలర్లు , సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక

## సుమారు ఐదు వందల మంది పోలీసుల బందోబస్తు.





క్యాతన్ పల్లి చైర్పర్సన్ గుడిసెల సంధ్యా రాణి



మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
క్యాతనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ఉత్కంఠకు శనివారంతో తెర పడింది. ఫిబ్రవరి 11వ తేదీన క్యాతన్ పల్లి మునిసిపాలిటీ ఎన్నికలు జరగగా 13 వ తేదీన ఓట్ల లెక్కింపు జరిగింది. 22 స్థానాలకు గాను బిఆర్ఎస్ సిపిఐ కూటమి కలిసి 14 సీట్లు, కాంగ్రెస్ 7 , ఇండిపెండెంట్ ఒక స్థానాల్లో గెలుపొందారు. ఫిబ్రవరి 16 వ తేదీన జరగాల్సిన చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. మరుసటి రోజు 17 వ తేదీన ఎన్నికకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ కౌన్సిల్ హాల్ లో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ల ముందే రసాబాస జరగడంతో అధికారులు మరోసారి ఎన్నికను వాయిదా వేశారు. 14 మంది ఉన్న కూటమి కౌన్సిలర్లు హై కోర్టును ఆశ్రయించడంతో నాలుగు వారాల్లో ఎన్నిక జరపాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ నాలుగు శనివారం ఎన్నిక నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు చేయడంతో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అధ్వర్యంలో ఎన్నిక సజావుగా జరిగింది. మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ గోడిసెల సంధ్యారాణి ఛైర్పర్సన్ గా, 22వ వార్డు సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదనపు కలెక్టర్ చంద్రయ్య చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు .దీంతో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసం వద్ద బిఆర్ఎస్ సిపిఐ పార్టీల శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. బాల్క సుమన్ ఇంటివద్ద ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.ఎన్నిక జరిగే క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి రామగుండం కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సైతం సందర్శించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




# Strengthening the National Economy under the Leadership of Nirmala Sitharaman



## The Second woman to hold full-time charge of both the defence and finance ministries




- The second woman to hold full-time charge of both the Defence and Finance Ministries.
- Under Nirmala Sitharaman's tenure as Finance Minister, India has emerged as the world's fourth-largest economy.
- Relief for the middle class through the enhancement of the income tax exemption limit to ¹ 12 lakhs.
- Reduction of corporate tax rates from 30% to 22%.
- Recipient of the "Distinguished Alumni Award" from Jawaharlal Nehru University in 2019.
- Provision of loans to street vendors under the PM SVANidhi scheme.
- Initiatives undertaken to establish "Weekly Huts" (Street Food Hubs) in urban areas.
- Featured seven times in Forbes' list of the world's most powerful women.
- Tamil Nadu is her birthplace; Andhra Pradesh is her marital home.





HYDERABAD, NETIDHATHRI : Renowned economist and BJP leader Nirmala Sitharaman currently serves as India's Minister of Finance and Corporate Affairs. She has held this portfolio since 2019. Prior to this, she served as the Minister of Defense. Since 2016, she has been serving as a Member of Parliament in the Rajya Sabha, representing the state of Karnataka. She was born on August 19, 1959, in the city of Madurai, Tamil Nadu. After completing her studies at Seethalakshmi College, she earned a bachelor's degree in Economics in 1980. Subsequently, she completed her postgraduate studies in Economics and Philosophy at Jawaharlal Nehru University (JNU). Nirmala Sitharaman joined the BJP in 2008 and served as the party's spokesperson from 2010 to 2014. In 2014, as part of Narendra Modi's first cabinet, she served as the Minister of State (Independent Charge) for the Ministry of Commerce and Industry. She continued in this position until September 2017. For a brief period between May and November 2014, she also discharged duties as the Minister of State for Finance and Corporate Affairs. After assuming ministerial office, she was elected to the Rajya Sabha from Andhra Pradesh in June 2014. In September 2017, she was appointed as the country's 28th Defence Minister. Following the Modi government's return to power for a second term, she was appointed as the Minister of Finance and Corporate Affairs on May 30, 2019. Having served in this capacity for five years, she continues to hold the same portfolio following the formation of the third Modi government in 2024. She made history by becoming the first woman since independence to head both the Defence and Finance ministries. She broke the record previously held by C.D. Deshmukh (1950–56) by becoming the longest-serving Finance Minister in the country to hold the office continuously without any breaks. Furthermore, with the budget presented in Parliament in February 2026, she achieved another milestone by becoming the first Finance Minister to present the budget nine consecutive times. Hailing from a Tamil Iyengar family, her parents were Savitri and Narayanan Sitharaman. Her father worked for the Indian Railways. She completed her schooling at Sacred Heart Convent Anglo-Indian School in Villupuram and at Vidyodaya School in Chennai. She passed her SSLC examinations from St. Philomena School and completed her Higher Secondary education at Holy Cross School in Tiruchirappalli. She pursued her studies at Seethalakshmi Ramaswami College in Tiruchirappalli, earning a degree in Economics in 1980. Subsequently, in 1984, she obtained a Master's degree in Economics and Philosophy from Jawaharlal Nehru University in Delhi. Although she later registered for a Ph.D. in Economics, she discontinued her studies midway and moved to London. This move was prompted by her husband, Parakala Prabhakar, receiving a scholarship to attend the London School of Economics.

After moving to London, she worked as a salesperson at the Regent Street Decan Store on Regent Street. Subsequently, she worked for a period as an assistant to an economist at the Agricultural Engineers Association, served as a Senior Manager in R&D at Pricewater houseCoopers for another period, and worked briefly at the BBC World Service. Upon returning to India in 1991, she was appointed as the Deputy Director of the Centre for Public Policy Services in Hyderabad. In 2004, she co-founded a private co-educational school named Pranava. In 2003, she was appointed as a member of the National Commission for Women, a position she held until 2005.

She joined the BJP in 2006 and was appointed as a member of the National Executive Committee in 2008. In 2010, she was appointed as the party's official spokesperson, a role she continued to fulfil until 2014. Subsequently, having served as the Minister of Defence in the Modi government, she set a record as the second woman—after Indira Gandhi—to hold this portfolio. It was during her tenure as Defence Minister that the Indian Air Force carried out the Balakot airstrikes on February 26, 2019. Following the Modi government's return to power in the general elections held that same year, the responsibilities of the Ministry of Finance were entrusted to Nirmala Sitharaman. She assumed these duties on May 30, 2019. She created history once again by becoming the second full-time female Finance Minister, following Indira Gandhi. During the COVID-19 pandemic, she served as the in-charge of the "COVID-19 Economic Response Task Force." Notably, it was during her tenure that India emerged as the world's fifth-largest economy in 2022, and is projected to become the fourth-largest by 2025. Prior to her assuming the role of Finance Minister, India ranked as the tenth-largest economy globally. As Finance Minister, she reduced the corporate tax rate from 30% to 22%. In contrast, for new companies, this rate is just 15%. Ten nationalized banks were merged and restructured into four robust public sector banks. During the COVID-19 pandemic, she bolstered the nation's economy by announcing the ¹ 20 lakh crore Atmanirbhar Bharat (Self-Reliant India) package. She played a pivotal role in promoting UPI payments and digital financial transactions. Under the "Make in India" initiative, she encouraged the domestic manufacturing of defence equipment. She earned the distinction of being the first female Defence Minister to fly in a Sukhoi-30MKI fighter jet. She launched a new scheme worth ¹ 10,000 crore to transform the country into a global manufacturing hub for the pharmaceutical sector. To encourage Small and Medium Enterprises (SMEs), she established a special fund with an allocation of ¹ 10,000 crore. She introduced a multilingual AI-based system to provide agricultural informant.

Scan QR to hear and read this news in our Netidhatri





# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం 2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2026 వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# కాన్పు సజావుగా జరగాలంటే..
# ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!



కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.

ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

# పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?



వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

# అధిక బరువుతో బాధపడుతున్నారా..
## అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.



ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%ొ% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.

# కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా..
# ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి? జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని



జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

# మెరుగైన ఆరోగ్యం కోసం
# ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణలు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు. మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా



సమతులాహారం  మితాహారం  తగినంత నీరు తీసుకోవాలి  మొక్కల ఆధారిత ప్రొటీన్స్
తీపి పదార్థాలకు చెక్  ఆరోగ్యకర కొవ్వులు  మనసుపెట్టి తినడం  సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

# ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో
# మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు.

ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లంగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి



గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.

